మేడ్చల్ పట్టణంలో బతుకమ్మ సంబురాలు

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో

మేడ్చల్ పట్టణంలోని రాఘవేంద్ర కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

జవహర్‌నగర్‌లో ఉత్సాహంగా బతుకమ్మ ఆడుతున్న మహిళలు

కన్నులపండుగగా దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు

కాప్రా: ఏఎస్‌రావునగర్ డివిజన్ భవానీనగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఘట్‌కేసర్: అన్నోజిగూడలో గాయత్రీ ఆలయంలో మహాలక్ష్మి అవతారంలో అమ్మవారి దర్శనం

శామీర్‌పేట: తూంకుంట గాయత్రీ మహాక్షేత్రంలో అన్నపూర్ణదేవిగా దర్శనం

కీసరగుట్టలో అమ్మవారు శ్రీ మహాలక్ష్మిగా భక్తులకు దర్శనం

మేడ్చల్ పట్టణంలో రాజారాజేశ్వరీ దేవిగా గడిమైసమ్మ తల్లి



చిలుకానగర్ డివిజన్‌లోని అమ్మవారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్

ఉప్పల్ ఎస్‌బీహెచ్ (బ్యాంక్) కాలనీలో గజలక్ష్మీదేవి అలంకారంలో దుర్గమ్మ

బోడుప్పల్ ద్వారకానగర్‌లో ఆలయంలో మంగళగౌరిగా దర్శనమిచ్చిన కొమురమ్మ

కలెక్టరేట్‌లో బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా, మహిళా అధికారులు

తూంకుంట మున్సిపాలిటీలో సద్దుల బతుకమ్మ సంబురాల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న కమిషనర్ వెంకటగోపాల్, డీఈఈ సునీత, అధికారులు

బోడుప్పల్: నిమిషాంభికాదేవి ఆలయంలో మహాలక్ష్మీదేవిగా దర్శనం

ఉప్పల్ వాసవీ ఆలయంలో గాయత్రీదేవి అలంకారంలో అమ్మవారు

ఘట్‌కేసర్: దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి వజ్రేష్ యాదవ్ ఘట్‌కేసర్‌లో మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యాలు యాదవ్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత మండపంలో ప్రత్యేక పూజలు చేశారు.

హరిహర క్షేత్రం శివాలయ నిర్మాణ పనులు పరిశీలన

ఉప్పల్, అక్టోబర్ 8 : చిలుకానగర్‌లోని చిలకేశ్వరస్వామి, గణపతి, గాయత్రి, సుబ్రహ్మణ్య, ఆంజనేయ, నవగ్రహ, సీతారామచంద్రుల ఆలయాల సముదాయలతో కూడిన హరిహర క్షేత్రం నిర్మాణ పనులను మంగళవారం ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామపెద్దలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు దాసరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్, చైర్మన్ అండ్ పీఆర్‌ఓ బూర్గుల రమేష్‌గౌడ్, దేవసాని బాలచందర్, బలరాం, అమృతరావు పతంగే, విఠల్, పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా డీజే.. నిర్వాహకుల అరెస్టు

ఉప్పల్, అక్టోబర్ 8: ఉప్పల్ మున్సిపల్ మైదానంలో దాండియా ఉత్సవాల పేరుతో నిబంధనలకు విరుద్ధంగా డీజే నిర్వహిస్తున్న నిర్వాహకులను ఉప్పల్ పోలీసులు అరెస్టు చేశారు. ఈమేరకు త్రీవ్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉత్సవాల్లో డీజే ఉపయోగించడంపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు దిలీప్‌కుమార్, యష్, శివశంకర్ లను అదుపులోకి తీసుకొని, పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మార్పీల సమస్యలను పరిష్కరించాలి

కీసర/శామీర్‌పేట, అక్టోబర్ 8: ఎమ్మార్పీ మెసెంజర్ యూనియన్ సమస్యలను పరిష్కరించాలని యూనియన్ నూతన అధ్యక్షుడు కందుకూరి యాదగిరి, ఉపాధ్యక్షుడు బి.సత్యనారాయణ కోరారు. మంగళవారం రాష్ట్ర ఎస్‌పీడీ కేవి నర్సింహారెడ్డిని, ప్రభుత్వ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డిలను మర్యాదపూర్వకంగా వారు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీ మెసెంజర్, ఎంటీఎస్ కోసం వినతి పత్రం అందజేశారు. వారు సానుకూలంగా స్పందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షుడు ఎన్.జంగయ్య, సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఎస్‌పీడీ కేవి.నర్సింహారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీ మెసెంజర్ యూనియర్ నూతన కమిటీ బృందం.

దుకాణం అద్దెకు వేలం

మేడ్చల్ రూరల్, అక్టోబర్8: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని దుకాణ సముదాయంలోని మూడో షాపును అద్దెకు వేలం పాటలో బుచ్చయ్య చారీ దగ్గించుకున్నాడు. మున్సిపల్ పరిధిలోని లక్ష్మీ నగర్ చౌరస్తాలో గల దుకాణాన్ని మూడు సంవత్సరాల కాల పరిమితితో నెలకు రూ.14,500 అద్దెకు బహిరంగ వేలంలో పాట పాడి ఆయన తీసుకున్నారు.

మెరుగైన వసతుల కల్పనకు కృషి

కాకతీయనగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రాజ్యలక్ష్మి తదితరులు

నేరేడ్‌మెట్, అక్టోబర్ 8: వినాయకనగర్ డివిజన్‌లో మెరుగైన వసతుల కల్పనకు కృషి చేస్తామని స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని కాకతీయనగర్ మెయిన్‌రోడ్డులో రూ.70లక్ష్యల నిధులతో మంజూరైన సీసీరోడ్డు పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈ సత్యలక్ష్మి, డీఈ. రాజ్యలక్ష్మి, సాగర్, వెంకటేష్, నాయకులు ఓం ప్రకాష్, సాయి సురేష్, జగదీష్‌చారి, సోమనాథ్ చారి, వెంకటేష్, రమేశ్ పాల్గొన్నారు.

మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

మల్కాజిగిరి, అక్టోబర్ 8: మద్యానికి బానిసైన ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సునీల్‌కుమార్ కథనం ప్రకారం.. గోపాల్‌నగర్‌కు చెందిన జయంత్‌కుమార్ (50) మద్యానికి బానిసై, ఇంటివద్దనే ఉంటున్నాడు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మంగళవారం ఉదయం అతడు గౌతంనగర్‌లో ఉంటున్న తల్లి కమలకుమారి వద్దకు వెళ్లాడు. ఇంటి వద్ద ఉన్న చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతడి భార్యదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు.

బీసీ నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, అక్టోబర్ 8: నిరుద్యోగయువతకు ప్రత్యేక ఉపాధి, శిక్షణ కార్యక్రమాల ద్వారా నిరుద్యోగ సమస్యలు తీర్చవచ్చని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ఏఎస్‌రావునగర్ డివిజన్ భవానీనగర్ కాలనీలో వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం ఆవరణలో 'బీసీ నిరుద్యోగ యువత కోసం ప్లేస్‌మెంట్ ఓరియెంటెడ్ ఉచిత శిక్షణ, నైపుణ్యాభివృద్ధి'కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్తరామారావు,డివిజన్‌బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, గోవింద, మణికందన్, శబ్బుకర్, కుమారస్వామి, మురళీపంతులు, రహీంపాల్గొన్నారు.



లక్ష్యం మేరకు 'ఉపాధి' కల్పించాలి

కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా

మేడ్చల్, అక్టోబరు 8 : రానున్న సంవత్సరంలో ఉపాధి హామీ పథకం లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాలని అడిషనల్ కలెక్టరేట్ రాధికా గుప్తా అధికారులను ఆదేశించారు. మంగళవారం గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బందికి ఒక రోజు అవగాహన సదస్సును కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో అన్ని రకాల పనులను పూర్తి చేసి, కూలీలకు ఉపాధి కల్పించాలని ఎంపీడీవో, ఎంపీవో, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. నర్సరీల్లో మొక్కల పెంపకం, నీటి నిల్వ సామర్థ్యం పెంపు తదితర గుర్తించిన 266 పనులను నిర్వహించాలన్నారు. గ్రామ స్థాయిలో నవంబర్ 30న, మండల స్థాయిలో డిసెంబరు 25 నాటికి, జిల్లా స్థాయిలో జనవరి 21, 2025 సభలు నిర్వహించి, ఉపాధి హామీ పథకం పనుల ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

పాల్గొన్న అధికారులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది

అంబేద్కర్ భవన నిర్మాణంలో నాణ్యత పాటించాలి

పనులను పరిశీలిస్తున్న దళితసేనా అధ్యక్షుడు వజ్జెల మురళి

శామీర్‌పేట, అక్టోబర్ 8: శామీర్‌పేటలోనిర్మిస్తున్న అంబేద్కర్ భవన నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని దళితసేన మండల అధ్యక్షుడు వజ్జెల మురళి అన్నారు. మంగళవారం కమిటీ సభ్యులతో కలిసి నిర్మాణ పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. కార్యక్రమంలో దళిత సేన నాయకులు తుంకి మల్లేశ్, నరేష్, భిక్షపత్తి, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The general public hereby informed that my clients, 1. SRI MULAKALA YERRI SWAMY, S/o. Sri Gangaiah Mulakala, 2. SRI KANAPURAM DEVOJI, S/o. Sri K.Krishnoji and 3. SRI KOTA SUBRAHMANYAM ILA, S/o. Late Sri Ila Subbarao, all are R/o. Hyderabad is intending to purchase the below mentioned Schedule of the property from SRI PRASHANT BAGADE, S/o Sri Gopal Rao Bagade, SRI GANESH RAMAMURTHI, S/o. Late Sri M.C.Ramamurthi and SRI J.MADHAV SARMA, S/o. Sri J.K.Sastry, all are R/o. Hyderabad and my clients has paid an advance towards part sale consideration.

All persons having any claim, objection, right etc., against to or in respect of the said property or any part thereof by way of inheritance, mortgage, sale, exchange, gift, liens, lease, charge, trust, maintenance, possession, easement or otherwise howsoever are hereby required to make the same known in writing with connected documents. to the undersigned at the address given below within a period of 15 (FIFTEEN) days from the date of publication hereof failing which the sale will be completed without reference to such claims, and the same if any will be deemed to have been waived.

SCHEDULE OF THE PROPERTY

All that the Residential Open Plot bearing No. 10 and Part of Plot No. 11, admeasuring 500.00 Sq.yards or 418.00 Sq.mtrs., in Survey No. 124, situated at Vampuguda, Kapra Mandal, Medchal-Malkajgiri District, Telangana State and bounded by: **Boundaries: NORTH:** Part of Plot No. 11, **SOUTH:** Plot No. 9, **EAST:** 30'-0" Wide Road, **WEST:** Neighbours Land.

Sd/- G.DURGA PRASAD, Advocate
Plot No. 308, Street No. 8-N,
Bhavani Nagar, Kapra, ECIL Post,
Hyderabad-62, **Cell: 9849708498.**
Place: Hyderabad, Date: 07-10-2024.